## మంచినీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని




మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 02 మార్చి, 2026 | పేజీలు : 06

# కోచ్ ఫ్యాక్టరీలో "స్థానిక" డిమాండ్

**80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి**

**భూ నిర్వాసితులకు తొలి ప్రాధాన్యం అవసరం**

**కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు జేఏసీ యత్నం**

**ఆందోళనకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు**

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ జిల్లా ప్రజల చిర కాలం వాంఛ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న వేళ ఉద్యోగాల్లో స్థానికులకు తొలి ప్రాధాన్యం కల్పించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దశాబ్దాల పోరాటం ఫలితంగా ఏర్పాటైన ఈ ఫ్యాక్టరీలో స్థానికులకు 80శాతం ఉద్యోగావకాశాలు కల్పించినపుడే సరైన సామాజిక న్యాయం చేసినట్టు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలు కాజీపేట చుట్టూ ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీ కోసం దేవాదాయ భూములతో పాటు పలువురు రైతులు తమ భూమిని అప్పగించారు. దేవాదాయ భూముల్లో కౌలు రైతులుగా పనిచేసిన వారు తమ ఉపాధిని పణంగా పెట్టి ఈ ఫ్యాక్టరీకి భూములిచ్చేందుకు అంగీకరించారు. ఈ నేపథ్యంలో భూ నిర్వాసితులకు ఈ ఫ్యాక్టరీలో ఉద్యోగావకాశం కల్పించాలని, స్థానిక యువతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.తెలంగాణలో ప్రత్యేకించి వరంగల్ జిల్లా విప్లవోద్యమానికి పెట్టింది పేరు. ఉపాధి అవకాశాలు సన్నగిల్లిన క్రమంలో దశాబ్దాల క్రితం స్థానిక యువత అటువైపుగా పయనించిన నేపథ్యం కూడా ఉంది. ఈ కోణంలో ఆలోచించినా రానున్న రోజుల్లో నిరుద్యోగం స్థానిక యువత పాలిట శాపంగా మారకుండా కేంద్రం ఈ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కాజీపేట, కడిపికొండ, మడికొండ, భట్టుపల్లి, అయోధ్యపురం, సోమిడి తదితర అనేక గ్రామాలు ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడి యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నది.

**కోచ్‌తో దశాబ్దాల కల నెరవేరే వేళ**

తొలి తెలంగాణ ఉద్యమం నుంచి ప్రారంభమైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్ తదుపరి 1980 దశకంలో ప్రభుత్వ ప్రతిపాదనల్లోకి చేరి అమలు దశలో అనేక అడ్డంకులు నెలకొన్నాయి. కాజీపేట ప్రాంతానికి మంజూరైన కోచ్ ఫ్యాక్టరీలు వివిధ ప్రభుత్వాల హయాంలలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళి, ఇక్కడి ప్రాంతవాసుల ఆశలను నీరుగారుస్తూ వచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో కేవలం వాగన్ పిరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటుగా మార్చింది. ఈ నిర్ణయంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వరంలో శంకుస్థాపన జరుగడంతో మిశ్రమ స్పందన లభించింది. ఏదో ఒక ఫ్యాక్టరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారనే అభిప్రాయం వ్యక్తమైన నేపథ్యంలో రాజకీయ పక్షాల నుంచి పెరిగిన ఒత్తిడికి కేంద్రం తలొగ్గి పీవోహెచ్‌ను కోచ్ నిర్మాణ ఫ్యాక్టరీగా మార్చారు.



దీంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమైంది. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చివరి దశకు చేరిన నేపథ్యంలో స్థానికులకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగం స్థానిక హక్కు అనే నినాదం ఊపందుకుంది.

**ప్రారంభోత్సవానికి ముందు స్థానికుల డిమాండ్**

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం దశాబ్దాల పోరాటం.. కలలు ఫలితాన్నివ్వబోతున్న వేళ.. ఇందులో స్థానికులకే 80 శాతం ఉద్యోగావకాశాలు కల్పించాలనే డిమాండ్ ఊపందుకుంటున్నది. ఇదే డిమాండ్‌తో శనివారం బీఆరెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాకు మాజీ మంత్రి టి. హరీష్ రావు హాజరయ్యారు. అలాగే కోచ్ ఫ్యాక్టరీ పూర్తి కావస్తున్న సందర్భంగా దీని కోసం పోరాడిన జేఏసీ, ఇతర సంస్థలు,

తరువాయి 3లో

## సర్పంచ్‌ను సన్మానించిన మంత్రి పొంగులేటి




**ప్రజాపక్షం/ములుగు:** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన వాజేడు, వెంకటాపురం మండలాల నూతన సర్పంచ్‌లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పనులపై దృష్టి పెట్టారని గ్రామ అభివృద్ధి పనుల్లో వేగం పెంచి గ్రామస్తులకు సహకరించాలని ప్రభుత్వం తరపున సర్పంచ్‌లందరికి సహకారాలు అందిస్తామని అలాగే వెంకటాపురం, వాజేడు మండలాలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఇప్పటికే మండలాలకు అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని రానున్న రోజుల్లో మండలాలను అభివృద్ధి పథంలో నడుపుతామని సర్పంచ్‌లందరూ అభివృద్ధి మీద దృష్టి పెట్టి పోటీపడి మరి పనుల్లో భాగం పంచుకోవాలని మంత్రులు సూచించారు. నూతన సర్పంచ్‌లకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు, ప్రజా ప్రతినిధులు సీనియర్ నేతలు చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులు

## నియోజకవర్గ ప్రజలపై ఉండాలి: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు, కరుణ కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు ఆకాంక్షించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ సాంప్రదాయలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ సంతోషాలు నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్ర శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్వామివారి కృపతో రాష్ట్రంలో శాంతి అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. దర్శన అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు మండపంలో వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.



## భగత్‌సింగ్ విగ్రహ స్థాపక కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రాయపర్తిః** మండల కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాదందా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థాపన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా చిర్ర సూరి ఉపాధ్యక్షులుగా భూక్య దుర్గయ్య, గప్పపేట దేవేందర్, నిమ్మగడ్డ సత్యం, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా వి నరసింహారావు, మైదంపాణి సంకినేని దశరథం కోశాధికారిగా దేరావత్ వీరన్న, కార్యవర్గ సభ్యులుగా అర్షం అశోక్, దేవావత్ వీరన్న, కార్యవర్గ సభ్యులుగా అర్షం అశోక్, దేవావత్ వీరన్న, కార్యవర్గ సభ్యులుగా అర్షం అశోక్, బోయినపల్లి అజయ్, జిల్లా రాజు, టి వెంకన్న, పి కావ్య, బి అనూష, అల్వాల నరేష్, సింగినేని సతీష్, ఎస్ యాకయ్య, బోళ్ల రమేష్, గౌరవ సలహాదారులుగా కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేటి విద్యార్థి, యువత దేశభక్తి సామాజిక బాధ్యలను పెంపొందించడానికి ప్రజాస్వామిక వాదులందరూ తమ వంతు కృషి సాగించాలని అన్నారు. దోపిడి, అణిచివేత, పీడనకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ లాంటి దేశభక్తులు సాగించిన కృషిని కొనసాగించాలని అన్నారు. నేడు దేశంలో జరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక వివక్షతలను రూపుమాపూ యువ తరం ముందుకు రావాలని అన్నారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దాడులను ఖండించాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, అధికార ప్రతినిధి గంగుల దయాకర్, నాయకులు బండి కోటేశ్వరరావులు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పడమర కోట చమన్ సెంటర్లో ఆ దేశాధినేతల దిష్టిబొమ్మలను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు దగ్ధం చేసి, అమెరికా, ఇజ్రాయిల్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలు ఇరాన్ పై దాడి చేశాయని, మళ్లీ తిరిగి గత రెండు రోజులుగా ఇరాన్ దేశంపై వైమానిక దాడులు చేస్తున్నాయని ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలు విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగుల రంజిత్, ఉపాధ్యక్షులు గంద్రాతి హరిబాబు, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, బండి వెంకటేశ్వర్లు, ఎండి అక్బర్ కుమారస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యువ శక్తి యూత్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రాయపర్తిః** మండల కేంద్రంలని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారే సోమ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి రూ.8300 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గారే వెంకట స్వామి, గౌరవ అధ్యక్షులు గారే సందీప్, మాచర్ల పరమేశ్, గారే కుమార్, గారే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గారే మహేందర్, గారే సంపత్, గారే కృష్ణ, గారే దయాకర్, గారే కృష్ణ, గారే రాకేష్, గారే రవీందర్, గారే సమ్మయ్య, గేట్ ఐలోని, గారే ఎల్లయ్య, గారే వినయ్, గారే సదిరపు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే గారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత శ్రీ తిరుమల నాథ స్వామి వారికీ కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేడుకను తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... శ్రీ తిరుమలనాథ కళ్యాణమహోత్సవానికి హాజరై స్వామి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తిరుమలనాథ స్వామి ఆశీస్సులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. రానున్న రోజులలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీల నర్సింహులు, ఈవో వంశీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జులుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** గ్రామపంచాయతీ కార్మికులకు 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల క్రమంగా వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం పాలకుర్తి సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వ్యతిరేకమైన జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం వలన కార్మికులు అన్ని రకాల పనులు చేయాలని చెప్పడంతో నైపుణ్యం లేని పనులు కూడా కార్మికులతో చేయించడం వలన ప్రమాదాలను జరిగి మరణిస్తున్నారని అన్నారు. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సీ పరిధిలోకి తీసుకువచ్చి వేతనాలు పెంచాలని అన్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా కార్మికులను అదనంగా నియమించాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్లో పేరు నమోదు కాని కార్మికులను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంత్యక్రియల ఖర్చులు 20వేల రూపాయలకు పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో గుండ్ల నరసయ్య, మామిడి రవి, సామర్ల చిన్న సాంబయ్య, ఉడుత ఓదెలు, సత్యపాల్ రెడ్డి, అబ్దుల్, కొమురమ్మ, సాంబయ్య, స్వామి, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించడం బాధాకరం



**ప్రజాపక్షం/రాయపర్తిః** ఎస్‌సి వర్గీకరణ ఉద్యమంలో మాదిగ మేధావులు ప్రాణాలు అర్పించడం బాధాకరమని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి ఐత రాజు, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మూడు దశాబ్దాల ఉద్యమంలో జాతి కోసం ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులను ఘనంగా స్మరించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి మండలాధ్యక్షుడు వశపాక కుమార్ మాదిగ, వేల్పుల కుమార్, గ్యార వెంకటేష్, వేల్పుల యాకయ్య, కార్తీక్, వరుణ్, సందీప్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ మాదిగ అమరుల త్యాగఫలమే



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఎస్సీ వర్గీకరణ అమలు మాదిగ అమర వీరుల ప్రాణ త్యాగ ఫలితమేనని ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల చిత్రప టాలకు పూలమా లవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాదిగలు హాజరై మాట్లాడుతూ, ఎస్సీలను ఏబిసిడిలు గా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయా ములో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మర్చి 1న మరణించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి మడిపల్లి సుమన్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు నిరుపటి అశోక్ మాదిగ, మాదిగ, మండల అధ్యక్షులు సిరిపంగ చంటి మాదిగ, పట్టణ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వేలేరు :** మూడు దశాబ్దాల ఎంఆర్‌పిఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్‌సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్య సాధన కోసం అమరులైన అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని ఎస్‌సీ కమ్యూనిటీ హాల్ నందు మండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా మద్దెలగూడెం సర్పంచ్ హనుమకొండ మనోజ్ కుమార్ హాజరై అమరుల చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల అస్తిత్వం కోసం హక్కుల సాధనకోసం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వం జరిగిన ఉద్యమపోరాటంలో అసువులు బాసిన వీరుల త్యాగాలు వృధాకావని వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటుదామని తెలిపారు. కార్యక్రమంలో కనుకం రాజయ్య, హనుమకొండ మనోజ్‌కుమార్, అధికారప్రథినిధులు రామంచ యేసు, మిడిదొడ్డి శ్రీకాంత్, నాయకులు అక్కల శంకర్, ఏలూరి వెంకటయ్య, చింతల నగేష్, జోగు మల్లయ్య, కొయ్యడ బాలరాజు, కొయ్యడ ఎల్లయ్య, కొయ్యడ శ్రీనివాస్, కొయ్యడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటికోసం పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని ఎస్‌సీ కాలనీవాసులకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగు నీటికి ఇబ్బందులు రాకూడదని గ్రామసర్పంచ్ మరిజె అనితనర్సింగారావు ఆదివారం పనులు ప్రారంభించారు.ఈసంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కాలనీ వాసులకు తాగు నీటికోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడం కోసం ముందస్తుగా నూతన పైప్ లైన్ వేసి తాగునీరు అందిచడం జరుగుతోందని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ అనితనర్సింగారావు,ఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్,వార్డు సభ్యులు జేరుపోతుల జగన్,గుడికందుల రాకేష్,రామంచ ప్రశాంత్,ఎస్‌సీకాలనీ అధ్యక్షుడు ఏలూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళలో పరకాల సివిల్ జడ్జి సాయి శరత్ దంపతుల పూజలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో హనుమకొండ జిల్లా పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ గాండ్ల శాంభవి, సాయి శరత్ దంపతులు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను జడ్జ్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి గోమాతలకు పండ్లను, దాన బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కాళేశ్వరంలో నేడు శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నేటి ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో శ్రీపాద విగ్రహం వద్ద శ్రీపాదరావు 89వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన దివంగత నేత స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## పరామర్శించిన తాళ్ళ రమేష్



నడికూడ/ప్రజాపక్షం: తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం హనుమకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన ఒగ్గు కథ కళాకారుడు కట్కూరి కుమార్ మాతృమూర్తి కట్కూరి లచ్చమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ ముదిరాజ్,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కోయిల రవి దబ్బాలు మృదేహానికి నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## పద్మాశాలి సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/గూడూరు: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమక్షపు మురళి ఆదేశాల మేరకు మానుకోట జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంటటేశ్వర్లు పిలుపు మేరకు పద్మాశాలి నూతన కమిటీ ఎన్నుకున్నారు. గూడూరు మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. గూడూరు మండల అధ్యక్షుడుగా పాపాని శ్రీనువాస్ ప్రధాన కార్యదర్శిగా ఎలాగం భాస్కర్ కోశాధికారిగా పాపాని రమేష్ మండల యూత్ అధ్యక్షుడుగా బత్తుల యశ్వంత్ మహిళా మండల అధ్యక్షురాలుగా పోగు జయ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు పాపాని శ్రీనువాస్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని మాపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర జిల్లా పద్మశాలి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల ఏకాంతం సామల చంద్రమౌళి నామని సదానందం తదితరులు పాల్గోన్నారు.

## స్త్రీ శక్తి -2026 అవార్డ్ అందుకున్న సాగంటి మంజుల

ప్రజాపక్షం/కేయూక్యాంపస్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో విద్యా కళాశాల అధ్యాపకురాలు, కవయిత్రి, గాయని, సామాజిక వేత్త, ప్రముఖ చిత్రకారిణి, సాగంటిస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సాగంటి మంజుల కు స్త్రీ శక్తి 2026 విమెన్ పవర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ ను అందించారు.ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రముఖ నగరం విజయవాడలోని బాలోత్సవ భవన్ లో జరిగిన మహిళ దినోత్సవ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు రమాపతి మాట్లాడుతూ అధ్యాపకురాలిగా నూతన తరానికి ఉపాధ్యాయులను తయారు చేస్తూ, చిన్నారుల నుండి పెద్దవారి వరకు అందరికీ అందుబాటులో ఉండి, అవసరం ఉన్నవారికి చేతనైన సాయం చేస్తూ, చిత్ర కళా రంగం లో వినూత్న ఒరవడులు సృష్టిస్తూ, స్త్రీలను, స్త్రీ శక్తిని తన కవితాంశంగా ఎంచుకుని అమ్మ భాషలో కవితలు రాస్తూ, తెలుగు భాషకు సేవ చేస్తూ, ఎందరో చిన్నారులను చిత్ర కళా శిక్షణ అందిస్తున్న మంజులకు ఈ అవార్డ్ ఇవ్వడం ఆనందంగా ఉందని కొనియాడారు.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మకత సాంస్కృతిక కమీషన్ చైర్మన్ పాడపాటి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## బాలల కోసం న్యాయమండలి ప్రారంభం



భూపాలపల్లి/ప్రజాపక్షం : భూపాలపల్లి జిల్లాలో బాల నేరస్థుల కేసుల వేగవంతమైన విచారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాలల న్యాయ మండలి శనివారం ప్రారంభమైంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు మండలిని ప్రారంభిస్తూ 18 ఏళ్ల లోపు బాలలకు శిక్ష విధించడం కంటే మార్పు, పునరావాసం ముఖ్య లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ గుంటి జ్యోత్స్న ఆధ్వర్యంలో ఈ మండలి కార్యకలాపాలు కొనసాగనున్నాయి. బాలల కేసుల్లో సున్నిత దృక్పథంతో విచారణ జరిపి, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించనున్నారు.కార్యక్రమంలో డి.ఎల్. ఎస్.ఏ కార్యదర్శి ఏ.నాగరాజు, బాలల న్యాయ మండలి సభ్యులు మేరుగు సుభాష్, ప్రొబేషన్ అధికారి రమణ మూర్తి, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఏ.ఓ అనిత వాణి, బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రవణ్ రావు, ఉపాధ్యక్షులు బల్లా మహేందర్, ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, జి.పి, న్యాయవాదులు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాస్ కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యశోదలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, ఎక్మో ఊపిరితిత్తుల మార్పిడి సేవలు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్, క్లిష్టమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులకు సరికొత్త ఆశలు కల్పిస్తూ.. అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, ఎక్మో, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ ఊపిరితిత్తుల మార్పిడి సేవలను విస్తృతం చేస్తోంది. ప్రధాన శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ ట్యూబర్క్యూలోసిస్, లింఫ్ నోడ్ ఇన్ఫెక్షన్లను ముందుగానే గుర్తించేందుకు సహాయ పడే ఎండో బ్రాంకియల్ అల్ట్రాసౌండ్ ఇబస్ వంటి అధునాతన విధానాలను నిర్వహిస్తున్నారు. వీటితో పాటు క్రయోలంగ్ బయాప్సీ, ట్యూమర్ డిబల్కింగ్, క్లిష్టమైన థొరాసిక్ ప్రక్రియలు కూడా అందుబాటులో ఉన్నాయి.వెంటిలేటర్లపై ఉన్నప్పటికీ శరీరానికి అవసరమైన ఆక్సిజన్ స్థాయిలను అందుకోలేని తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం ఉన్న రోగుల కోసం ఆసుపత్రిలోని ఎక్మో ప్రోగ్రామ్ ప్రాణవాయువులా పనిచేస్తోంది. పేషేంట్ ఉన్న చోటికే వెళ్లి ఎక్మోను ప్రారంభించే ఆన్సైట్ ఎక్మో ఇనిషియేషన్ , రోడ్డు రవాణా సేవలను కూడా వైద్య బృందం అందిస్తోంది. ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రులలో విషమ స్థితిలో ఉన్న రోగులను సురక్షితంగా సోమాజిగూడకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. కరీంనగర్, నాందేడ్, లాతూర్ వంటి నగరాల నుండి వచ్చిన పలువురు పేషేంట్లు ఈ సకాలంలో అందిన ఎక్మో సాయంతో కోలుకున్నారు.అధునాతన ఊపిరితిత్తుల చికిత్సల్లో తన అగ్రస్థానాన్ని దాటుకుంటూ, యశోద హాస్పిటల్స్ ఇటీవల 12 ఏళ్ల బాలుడికి ప్రపంచంలోనే అతి పిన్న వయస్సుడైన పారాక్వాట్ సంబంధిత ఊపిరితిత్తుల మార్పిడిని విజయవంతంగా నిర్వహించి వైద్య చరిత్రలో మైలురాయిని సృష్టించింది. కఫ్, బ్రోన్కి యెక్టాసిస్, దీర్ఘకాలికంగా ఆక్సిజన్ లేదా ఎక్మోపై ఆధారపడిన పేషేంట్లు ఇప్పుడు ఊపిరితిత్తుల మార్పిడి ద్వారా తిరిగి చురుకైన, స్వతంత్ర జీవితాన్ని పొందవచ్చని ఈ సందర్భంగా డాక్టర్ లు తెలిపారు. క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారికి సమయానుకూలంగా చికిత్స అందించి పునర్జీవనం ప్రసాదిస్తారని చెప్పడం జరిగింది.

## రామభద్ర స్వామి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



ప్రజాపక్షం/కమలాపూర్: శ్రీరామభద్ర స్వామి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కోరుకున్నట్లు తెలిపారు. కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో గల శ్రీ రామభద్ర స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీరామభద్ర స్వామి కళ్యాణానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. అనంతరం వారు భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకులు ఘన స్వాగతం పలికారు. భక్తులతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. తదుపరి మర్రిపల్లిగూడెంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళను ప్రణవ్ సందర్శించారు. త్వరలోనే అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు. ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లిగూడెం గ్రామ సర్పంచ్ రాజు, మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రవిందర్, మార్కెట్ డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఎడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం



ప్రజాపక్షం/హనుమకొండ: డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఎడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు తెలిపారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఎడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ శ్రీ కాంత్ రాజు స్పష్టం చేశారు.

## కోచ్ ఫ్యాక్టరీలో 'స్థానిక' డిమాండ్

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పార్టీలు ఒక్కరొక్కరుగా గొంతెత్తుతున్నారు. స్థానికులకు ఉద్యోగావకాశం కల్పించినపుడు సరైన న్యాయం జరుగుతోందంటున్నారు. అందుకోసం స్థానికులకే 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ డిమాండ్ న్యాయమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 10 నుంచి 15 వేల మందికి ఉపాధి లభిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ ఫ్యాక్టరీపై ఆశతో అనేక మంది ఇంజినీరింగ్, డిప్లొమో, ఐటిఐ, ఏటీసీల్లో చదువులు పూర్తి చేసిన నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.

**మార్చి 8న జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

మన పిల్లలకు మన ఉద్యోగాలు' అనే డిమాండ్‌తో ఇటీవల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ స్థానిక నాయకులు, వివిధ ప్రజాసంఘాలు, రైల్వే ఉద్యోగ,కార్మిక కుటుంబాలు ఇదే డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం, రైల్వే శాఖ సామాజిక న్యాయానికి కట్టుబడి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే మరో ఆందోళన కొనసాగిస్తామంటూ స్పష్టం చేస్తున్నారు. ఈ సమస్యపై జేఏసీ ఇప్పటికే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.ఈ సమస్య పై మార్చి 8వ తేదీన కోచ్ ఫ్యాక్టరీ వద్ద నిరసన దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. ఈ అంశం పై అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు నిరసనకు సిద్ధమవుతున్నాయి.

## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ప్రజాపక్షం/కమలాపూర్: ఎస్సి వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ళ రాజు మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. అదే విధంగా మాదిగ అమరవీరుల ఆశయాలను నెరవేర్చడం జరిగింది. ఎస్సి వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ ఎస్సి వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల కుమారస్వామి మాదిగ, కొయ్యడ బిక్షపతి మాదిగ, మట్ల ప్రవీణ్ మాదిగ, శనిగరపు రాజు మాదిగ, పోగుల మల్లయ్య మాదిగ, చిరంజీవి మాదిగ, రత్నం మాదిగ పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం

ప్రజాపక్షం/కమలాపూర్: రెక్కాడితే గాని డొక్కాడని కొందరి బ్రతుకులకు ఆసుపత్రిలో వివిధ కారణాలతో అనారోగ్య బారిన పడిన వారికి వైద్య సహాయం కింద అందించే సిఎం సహాయనిధి పేదలకు వరం వంటిదని మండలంలోని ఉప్పల్ గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమనాగరాజు అన్నారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సహకారంతో గ్రామానికి చెందిన బుర్ర స్వరూప సాంబయ్య కి రూ. 23వేల 500 విలువ గల చెక్కును సర్పంచ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రబెల్లి రజిత శ్రీధర్ రావు, పసునూటి రాజా ప్రతాప్, గ్రామ పెద్దలు పూసల గణేష్, తాళ్ళ శ్రీధర్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : హనుమకొండ జిల్లాలో నారాయణ (కార్పొరేట్ ) స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ కార్యక్రమం జరిపినట్లు ప్రిన్సిపల్ వి అలేఖ్య ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ మాట్లాడుతూ...దీని ప్రాముఖ్యత విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం అని,అంతేకాకుండా ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాకుండా, విద్యార్థుల ప్రతిభను బయటకు తీసుకువచ్చే ఒక మంచి వేదిక అని అన్నారు. దీని ద్వారా ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందని,పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న విషయాలను ప్రాజెక్టులు, మోడల్స్ ద్వారా ప్రాక్టికల్‌గా చూపించే అవకాశం లభిస్తుందన్నారు. నైపుణ్యం, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణకు, విజ్ఞానిక, వైజ్ఞానిక,ప్రదర్శనలు ఇలా ఎన్నో రకాల నైపుణ్యాల వల్ల విద్యార్థులలో చాలా వరకు జీవితంలో సెల్ఫ్ కాన్ఫిడెంట్ పొందుతారన్నారు. అనంతరం ప్రిన్సిపల్ వి అలేఖ్య మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అంతేకాకుండా విద్యార్థులు తమ ప్రాజెక్టులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముందు వివరించేటప్పుడు వారి ధైర్యం, నమ్మకం పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అలేఖ్య, అకాడమిక్ డీన్ రాజశేఖర్,కో సాయి కృష్ణా, శ్యామల, శిరీష, లాకృతి, అనూష, కరుణ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం/పాలకుర్తి : స్టేషన్‌ఘనపూర్‌లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో జెడ్పీహెచ్‌ఎస్ పాలకుర్తి 10వ తరగతి విద్యార్థి ఎల్లబోయిన చరణ్‌రాజ్ పాల్గొని తన క్రీడా ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి క్రీడలు యాదాద్రి భువనగిరి జిల్లాలో మార్చి 1, 2వ తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన చరణ్‌ను పాఠశాల హెచ్‌ఎం పాయం శోభారాణి, ఉపాధ్యాయ బృందం రమేష్, సుమత, సోమల్లు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

## ఎస్సి వర్గీకరణలో మాదిగ అమర వీరుల త్యాగం వెలకట్టలేనిది



ప్రజాపక్షం/రఘునాథపల్లి : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్సి వర్గీకరణ కొరకు జరిగిన పోరాటంలో మృతిచెందిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ మండల అధికార ప్రతినిధి ఆరూరి దయాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మృతిచెందిన మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రవి మాదిగ, అబ్బయ్య, నర్సింగరావు, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు అఖిల్, శ్రీనివాస్, శ్యామ్, అశోక్, కుమార్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వరంగల్ నగరంలోని కరీమాబాద్ సమీపంలో ఉన్న కివి పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ డేను పురస్కరించుకొని కివి పాఠశాల యందు సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రారంభించి విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన టువంటి 230 సైన్స్ ఎగ్జిబిట్‌లను ప్రతిబింబించేలా ద్వాదశ జ్యోతిర్లింగాలు, నవదుర్గలను కూడా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కూడా ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజినీ, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లు తొలగించడం అన్యాయం

ప్రజాపక్షం/ నల్లబెల్లి : అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెచ్చి ప్రజాపాలన అందిస్తామనీ ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం క్రమంగా తన పేదల వ్యతిరేక విశ్వరూపాన్ని ప్రదర్శించడమే ప్రజాపాలన అంటారా అని కుమారస్వామి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో వైనాల వీర స్వామి అధ్యక్షతన జరిగిన బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్, చేవెళ్ళలో ఇచ్చిన దళిత డిక్లరేషన్ , ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన వంటి హామీలను నమ్మి బహుజనులు ఓట్లేసి అధికారం అప్పగిస్తే, కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలలో ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశం దాహంతో ఉన్నోడికి కనపడే ఎండమావిగా బోగస్ గా మార్చారన్నారు. అలాగే చేవెళ్ల డిక్లరేషన్ వలన కూడా ఎస్సీలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. హైడ్రా పేరుతో మూసీ నది ప్రక్షాళన పేరుతో ఇప్పటికే అనేక వందల ఇండ్లు కూల్చి ఆ కుటుంబాలను దిక్కు లేని వారిని చేశారన్నారు. ఎంఎల్‌పిల పరిస్థితి నానాటికీ తీసికట్టులాగా ఉందన్నారు. ఇవన్నీ సరిదిద్దుకొంటేనే ప్రజాపాలన అవుతుందన్నారు. లేకపోతే ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు తీవ్రరూపం తీసుకొంటాయన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న విషమ పరిస్థితి నుంచి బయటపడుతుందనుకొంటున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజమైననిజమైన ప్రజాపాలన వైపు నడవాలన్నారు. ఈ సమావేశం ధర్మారం సాంబయ్య వైనాలజంపయ్య వైనాల మధు బొద్దుల దశరథం ముత్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మురికి వాడలు లేని నర్సంపేట మా లక్ష్యం

ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో మురికి వాడలు లేకుండా చేయడమే తమ పాలక వర్గం లక్ష్యమని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు పట్టణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో పాల్గొన్న చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 30 వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూడడానికి అన్ని వార్డులు పర్యటిస్తున్నట్లు తెలిపారు. త్రాగు నీటి సమస్య, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా పద్మశాలి బిడ్డగా పుట్టి నర్సంపేట చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, నర్సంపేట పద్మశాలి కుల బాంధవుల ఇంత పెద్ద ఎత్తున అభినందన సభ ఏర్పాటు చేసిన కుల బాంధవులందరికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాశ్, గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాస రావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, స్థానిక కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు వెలుదండి స్వరూప, ప్రధాన కార్యదర్శి కోడాటి అనిత, కోశాధికారి గాజుల విమల, గోక రామస్వామి, కోడాటి వీరాస్వామి, గడ్డం రాజేందర్, పుట్టపాక రామస్వామి, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గాజుల రాము, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హైస్కూల్‌లో సైన్స్ డే




ప్రజాపక్షం/ఖిలావరంగల్ : కరీమాబాద్ ప్రాంతంలోగల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్, కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి, ప్రత్యేకాధిగా వరంగల్ జిల్లా వడుప్సా గౌరవాధ్యక్షులు శ్యామ్‌లు హాజరయ్యారు. రవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే సైన్స్ ఫెయిర్ అని అన్నారు. శ్యామ్ మాట్లాడుతూ నిత్యం తరగతి గదిలో మాత్రమే పాఠ్యాంశాలను బోధించడం కా కుండా ప్రయోగాత్మకంగా పరిశీలనలో భాగంగా విజ్ఞాన ఉత్పత్తి కి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దా దాపుగా 450 మంది విద్యార్థిని, విద్యార్థులు 196 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గుర్తుగా ప్రభుత్వం జాతీయ సైన్స్ దేగా ఫిబ్రవరి 28ని ప్రకటించిందని అన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని మేధో మదనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమ్మక్క గద్దె, సారక్క గద్దె, ఖైడ్ గ్రూపింగ్, మ్యాథమెటికల్ మోడల్స్, సొరశక్తి, భాషాంశాలు, భౌతిక రసాయన శాస్త్రాలు, బోనాలు, బతుకమ్మ, తెలుగు పండగలు వంటి అనేక అంశాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వడుప్సా జనరల్ సెక్రటరీ రవి, ట్రెజరర్ టి జ్ఞానేశ్వర్ సింగ్‌లు హాజరై ప్రసంగించా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోంటిస్సోరి హైస్కూల్‌లో సైన్స్ డే వేడుకలు

ప్రజాపక్షం/నెక్కొండ : జాతీయ సైన్స్ డే సందర్భంగా స్థానిక మోంటిస్సోరి హైస్కూల్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న సివి రామన్ కనుగొన్న రామన్ ప్రభావంకు గాను దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ డే జరుపుకుంటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, పోస్టర్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక, అంతరిక్ష పరిశోధనలు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య రంగాల్లో శాస్త్ర విజ్ఞానం ఎలా విప్లవాత్మక మార్పులు తెచ్చిందో విద్యార్థులు వివరణాత్మకంగా వివరించారు. ప్రధాన అతిథిగా హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ శాస్త్రం మనం దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, మూఢ నమ్మకాలను పారద్రోలుతూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వి




ద్యార్థుల్లో పరిశోధనా స్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యకరమలు అవసరమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే చిన్నప్పటి నుండే జిజ్ఞాస, ప్రశ్నించే స్వభావం ఉండాలని అన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని బలోపేతం చేశాయి.

## ఇన్నయ్య అరెస్టు దుర్మార్గం



ప్రజాపక్షం/జఫర్‌గఢ్ : ఇన్నయ్య అరెస్టు దుర్మార్గమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సాగరం గ్రామానికి చెందిన గాదె ఇన్నయ్య తండ్రి సోలోమాన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్నయ్యను రెండు నెలలకుపైగా అక్రమంగా అరెస్ట్ చేసి అనేక కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఆశ్రమంలోని పేద పిల్లలకు సహాయం చేస్తుంటే దాతలను కూడా బెదిరించడం దురదృష్టకరమన్నారు. ఇన్నయ్య జైలుకు వెళ్లిన తరుణంలో తల్లిదండ్రులు బెంగతో కన్నుమూయడం మరింత బాధాకరమన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులతో మాట్లాడి కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌వీ నాయకులు విజయ్‌కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, యువజన జిల్లా జిల్లా నాయకులు రాకేష్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం



ప్రజాపక్షం/జనగామ టౌన్ : జనగామ మున్సిపల్ నూతన చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఆదివారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశ) కమిటీ మెంబర్ బక్క శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నోముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆరుట్ల లోకమంతరెడ్డి, విజయ్‌కుమార్, బూడిద జ్యోతి గోపి, మంత్రి సుమలత శ్రీశైలం, భాస్కర్, బాలా భార్గవ్‌త్యాజ్, రజని క్రాంతి, ఉమారాణి యుగేందర్, అందాలు, సుశీల, రమేష్, అనిత వెంకటేశ్వర్లు, ప్రసాద్‌లను శాల్వలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్, యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

## గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండొద్దు



ప్రజాపక్షం/కొడకండ్ల : గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండొద్దని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఎంపీ కడియం కావ్య నిధుల నుంచి జీపీ నిధుల ద్వారా మంజూరు చేసిన పైప్ లైన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఎంపీ నిధులు రూ. 3లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే జీపీ ద్వారా కూడా అదనపు లైన్‌లను వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ షన్ను, ఏఎంసీ డైరెక్టర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ యాకయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రవీందర్, వార్డు సభ్యులు, జీపీ సిబ్బంది, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన బాజా సే ఇండియా పోటీలు

## జాతీయ స్థాయి బాజా సే పోటీలు నిర్వహించడం భేష్

## జిల్లా అడిషనల్ ఎస్‌పి మహేందర్

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** జాతీయ స్థాయిలో బివిఆర్ ఐటీ కాలేజీలో మెకానికల్ బాజా సే ఇండియా పోటీలు ఘనంగా నిర్వహించడం ఎంతో భేష్ అని జిల్లా అడిషనల్ ఎస్‌పి మహేందర్ అన్నారు. బాజా సే ఇండియా ముగింపు ఉత్సవాలకు ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ, బాజా సే ఇండియా పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని ఆయన అన్నారు. పోటీలలో పాల్గొంటున్న ప్రతి జట్టుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పోటీలను ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సం, జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇలాంటి పోటీలు నిర్వహిండం ప్రథమమని, అటువంటి పోటీలు 2024, 2025, 2026లలో వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత తమ ఇంజనీరింగ్ కాలేజీకి చెందుతుందని అన్నారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం బహుమతుల ప్రదాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబె ప్రధాన ఉపన్యాసంలో మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించటమనేది వరుసగా మొదొవసారని, శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ శ్రీ కె వి విష్ణురాజు దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు, ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని, విష్ణురాజు ఆలోచన రూపమే ఇంతటి భారీ ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా మహేష్ బాబు పాల్గొనగా, ప్రెసిడెంట్ సే ఇండియా డాక్టర్ నాగరాజన్, శ్రీ షహే కోయెన్, బిటుబి అమ్మకాలు, మార్కెటింగ్ సలహాదారుడు హెచ్‌ఐపిపి, విశిష్ట అతిథిగా శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని జట్లకు అభినందనలు తెలుపుతున్నామని, పోటీలకు సహాయం అందించిన దాతల తోడ్పాటు మరువలేమని, దాతల సహాయంతో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించామని, ముఖ్యంగా బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చాలా అద్భుతమైన సహాయం తోడ్పాటు అందించిందని, బాలరాజ్ సుబ్రమణియన్, బాజా సే ఇండియా చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరిచారు.మనోనీత్ సింగ్ , అడ్వైసర్ ఆఫ్ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె రాయుడు, డాక్టర్ మధుబాబు, డాక్టర్ డి వి రాజు మెకానికల్ ప్రొఫసర్ ఆఫ్ ది ఈవెంట్ ఆర్గనైజర్, డాక్టర్ వరుణ్ హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ ఆఫ్ బివిఆర్ఐటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలాజీ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు పాల్గొన్నారు. బాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు మేనేజర్, శ్రీ బి బాపిరాజ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్టిఎల్‌ఎన్ సురేష్ కృషితో పోటీలు విజయవంతం అయ్యాయని నిర్వాహకులు తెలిపారు.




# కౌన్సిలర్లకు సన్మానం..



**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట మున్సిపాలిటి ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొందిన 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, 8వ వార్డు కౌన్సిలర్ శంకర్‌గౌడ్‌లను వంజరి సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వంజరి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్లను పూలమాలలు, శాలువాలతో సన్మానించి మెమోంటులు అందించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని ప్రకటించారు. చిత్తారమ్మ దేవాలయం వద్ద పాలకవర్గం సభ్యులు మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈకార్యక్రమంలో పటేరి రవీందర్, నవాత్ ప్రభాకర్, కాలేరు హరికిషన్, నవాత్ నవీన్, శ్రీనివాస్, నవాత్ ప్రసాద్, కాలేరు ప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం మండలాధ్యక్షుడు వడ్లూరి పర్శరాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం వారు చేసిన పోరాటాల స్ఫూర్తిని త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ చింతకింది పర్శరాములు,నాయకులు మోదుంపెల్లి రాజు,బెజ్జంకి శంకర్,లింగాల శ్రీనివాస్, బొనగం రమేష్, బొర్ర సురేస్ కుమార్, ఉప్పులేటి బాబు, చిలుముల రవిందర్, సుంచు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ అమ్మవార్లకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఈ నెల 6న గ్రామంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు అందులో భాగంగా ముందుగా అమ్మవార్లకు బోనాలు చెల్లించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్‌కు వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం / గజ్వేల్ :** అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్ ను ఆదివారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ లో పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానిస్టేబుల్ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు ఎదిగిన ఇస్మాయిల్ 37 ఏండ్లు పోలీస్ శాఖలో విధులు నిర్వహించినట్లు స్పష్టం చేశారు. ఎలాంటి మచ్చ లేకుండా సేవలందించిన ఆయనకు ప్రభుత్వం నుండి పెన్షన్, రిటైర్డ్ బెనిఫిట్స్ రాకపోవడంతో అప్పుల పాలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అనారోగ్యం బారిన పడిన ఇస్మాయిల్ అప్పులు చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తుండగా, ప్రభుత్వానికి ఇంకా కనువిప్పు కలగడం లేదని విమర్శించారు. నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేసిన ఇస్మాయిల్ ను వివిధ కారణాలు చూపుతూ వేధించడం తగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఆయనకు అందాల్సిన పెన్షన్, ఇతర బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. తనకు జరుగుతున్న అన్యాయాన్ని రిటైర్డ్ ఎస్సై ఇస్మాయిల్ ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డితో మొరపెట్టుకోగా, అండగా ఉంటామని పేర్కొంటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని వివరించారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిలర్లు శ్రీధర్, గోలి మమత సంతోష్ గుప్త, నేతలు రహీం, స్వామిచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ రిపోర్ట్ అభ్యంతరకరం

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్




**ప్రజాపక్షం / గజ్వేల్ :** ఉపాధ్యాయుల జీతాలపై విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు అభ్యంతరకరమని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ లోని కొన్ని అంశాల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టు పరిశీలిస్తే పల్లెల్లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల మూసివేతను చట్టబద్ధం చేస్తున్నట్లు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఆయా పాఠశాలల సమస్యలకు పరిష్కారం చూపకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుండగా, ఆ డైరెక్షన్లోనే ఈ కమిటీ పని చేసిందని తెలిపారు. ఏ కమిషన్ అయినా ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిపాదించే ముందు ప్రస్తుత వ్యవస్థలోని లోపాలు, కారణాలు చూపుతూ ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిపాదిస్తుందని గుర్తు చేశారు. కానీ తెలంగాణ విద్యా కమిషన్ ఆ విధంగా చూపలేదని చెప్పారు. సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో విద్యా పాలసీ రూపొందిస్తుంటే అది దేశంలోనే ఆదర్శంగా ఉంటుందని భావించగా, కమిషన్ దాని పరిధిలో లేని అంశాలను ప్రస్తావిస్తూ సమాజం దృష్టిలో టీచర్ల స్థాయిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 18 శాతం బడ్జెట్ ఇవ్వాలనే ప్రతిపాదన, టీచర్ల జీతాలు రేషనలైజ్ చేయాలని, ప్రతిభ ఆధారంగానే ప్రమోషన్లు ఇవ్వాలని సూచించడం కమిషన్ కు టీచర్లపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. పాఠశాల వ్యవస్థకి మూలమైన ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల మూసివేత నిర్ణంయ మానుకొని ప్రస్తుత పాఠశాలలకు నిధులు కేటాయిస్తూ, పర్యవేక్షణ వ్యవస్థని పటిష్టం చేసి దశల వారీగా ప్రైవేట్ స్కూల్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జోన్ కన్వీనర్ శ్రీనివాస్, వర్గల్, గజ్వేల్ మండలాల అధ్యక్షులు పర్వతం నర్సయ్య, తాళ్ల నాగరాజు, ములుగు మండల ప్రధాన కార్యదర్శి రాజనర్సింలు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు కృషి

## సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి



**ప్రజాపక్షం/రామాయంపేట:** వేసవికాలంలో గ్రామంలో నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యగా బోర్లు వేస్తున్నట్లు మండల పరిదిలోని అక్కన్నపేట సర్పంచు బక్కయ్యగారి యాదగిరి తెలిపారు. శనివారం పంచాయతి కార్యాలయం సమీపంలో బోరు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో భూగర్భజలాల మట్టం పడిపోతుందని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపడుతున్నామని వివరించారు. గ్రామంలో కోతుల బెడద పెరిగిన విషయాన్ని సర్పంచ్ ప్రస్తావించారు. కోతులను పట్టుకొని అటవీప్రాంతానికి తరలిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి పాలకవర్గం కృషి చేస్తుందని గ్రామస్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎన్.ఎం ప్రసాద్, వార్డు సభ్యులు సురేందర్, మహేష్, శ్రావణ్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, ఆరెపల్లి స్వామి, శశిదర్, బి.శ్రీకాంత్‌తో పాటు నాయకులు ఒగ్గ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమిషనర్ రాహుల్ రాజ్ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందని, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతుందని మహిమాన్విత వన దుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం లింగోజిగూడ తండాకు చెందిన నెనావత్ బిక్యానాయక్ కుమారుడు నెనావత్ తారాసింగ్ ప్రమాదవశావత్తు మృతిచెందగా ఆ కుటుంబానికి మాజీ వైస్ ఎంపిపి రమాకాంత్‌రెడ్డి పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం, అదేవిధంగా సర్పంచ్ బాసంపల్లి అమృతఅశోక్‌గౌడ్ రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవినాయక్, ఉపసర్పంచ్ గన్య, నాయకులు అరవింద్ గౌడ్, భూపాల్, ఆంజనేయులు, శేఖర్, రాజు, పోచయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ దరఖాస్తుకు గడువు పొడగింపు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు చివరి తేదీ ఫిబ్రవరి 28 కాగా ఈనెల మార్చి 10 వరకు పొడిగించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భూమేష్ ఓ ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. 6 నుండి 10వ తరగతి ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సర్పంచ్‌ల చొరవతో గుంతల పూడ్చివేత



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మెట్పల్లి నుండి ఖా నాపూర్ వెళ్లే మార్గ మధ్యలో ఓబులాపూర్ గ్రామంలో రహదారి వెంబడి గుంతలమయం కావడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇరు గ్రామాల సర్పంచులు చొరవచూపి గుంతలను పూడ్చి వేశారు. ఆదివారం ఓబులాపూర్ సర్పంచ్ తోట మాధురి రాజిరెడ్డి, ఓబులాపూర్ తండా సర్పంచ్ లకావత్ కాంతి జ వహర్లాల్ లు ఆర్ అండ్ బి అధికారులదృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులను తొలగించారు. ప్రయాణికులు వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను గుర్తిం చి సమస్యకు పరిష్కారం చూపిన ఇరు గ్రా మాల సర్పంచులకు, ఆర్ అండ్ బి అధికారులకు వాహన చోదకులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్‌పి హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్




**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో ఆదివారం సైన్స్ ఫేర్ ను మ్యాక్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాక్స్ అకాడమీ చైర్మన్ మ్యాక మ హేష్ మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫేయిర్ నిర్వహించామని, ఆధునిక ప్ర పంచంలో శాస్త్ర, సాంకేతిక రంగంలో విజేతలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలను ఆయనతో పాటు వ్యక్తిత్వ వికాస నిపుణులు విజయరఘురామరాజు, ఎఐ నిపుణులు గజ్జల అశోక్‌లు తిలకించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలి సి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులను అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులను మల్యాల గ్రామ సర్పంచ్ బొట్ల జయప్రసాద్ ఘనంగా సన్మానించారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా..

### ఎంపి బండి సంజయ్

**ప్రజాపక్షం/కోహెడ :** బిజెపి సర్పంచ్ గెలిచిన గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చి అభివృద్ధికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కోహెడ మండల పరిధిలోని విజయ నగర్ కాలనీలో బిజెపి అభ్యర్థిని కాతం (సాదులు) అమూల్య రాజశేఖర్ రెడ్డిని ఏక గ్రీవ సర్పంచ్ ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం ఎంపి బండి సంజయ్ గ్రామానికి విచ్చేసి రూ.10 లక్షల ఎంపి నిధుల కాపిని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోహెడ మండలంలో సుమారు రూ.40 కోట్లకు పైగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించానని, ప్రజల కోసం నిరంతరం పని చేసే తత్వం వ్యక్తినని అన్నారు.బండి సంజయ్ ఏమి చేసిండు అనే వారికి నా పని తీరే వారికి సమాధానం అని అన్నారు.అన్ని గ్రామాల అభివృద్ధికి సహకారిస్తూనే బిజెపి సర్పంచ్ గెలిచిన గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చేందుకు సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,ఖమ్మం వెంకటేశం,జాలిగం రమేస్,బిజెపి సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి,పకీడే సంపత్,ఉప సర్పంచ్‌లు,వార్డు సభుఒ్యలు తదితరుల పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో రామాయంపేట విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/రామాయంపేట :** హన్మకొండలో జరిగిన కరాటే పోటీల్లో రామాయంపేట కస్తూర్బా పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఫైటర్స్‌షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి నేషనల్ లెవల్ కరాటే టోర్నమెంట్‌ను ఆదివారం హన్మకొండలో నిర్వహించారు. ఈపోటీల్లో పాల్గొన్న రామాయంపేట కస్తూర్బా విద్యార్థులు 16 మంది మెడల్స్ సాధించి శతశాతం విజయం సాదించారు. అండర్12లో 3 స్వర్ణ పథకాలు, 2 కాంస్య పథకాలు, అండర్ 14లో 3 స్వర్ణ పథకాలు, 2 రజత పథకాలు, 2 కాంస్య పథకాలు, కటాస్ విభాగంలో అండర్ 12లో 2 స్వర్ణ పథకాలు, 2 రజత పథకాలు సాదించారు. ఈసందర్భగా కరాటే గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్ విద్యార్థినుల ప్రదర్శనను అభినందించారు. విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేసే విదంగా కృషి చేసిన బ్లాక్ మాస్టర్ శ్యాంకుమార్, రామకృష్ణ, నాగరాజుల శ్రమను కొనియాడారు. జాతీయ స్థాయిలో పథకాలు సాదించి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన విద్యార్థినులను అద్యాపక బృందం అభినందించారు.


# పది ఫలితాల్లో సిద్దిపేట జిల్లాను మొదటిస్థానంలో నిలపాలి

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** విద్యార్థుల స్టితిని,గతిని మార్చేది పదో తరగతి అని.. పదో తరోగతిలో మంచి మార్కులతో పాసైతే మీ రాత మారుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పదో తరోగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి ఐ ప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. మీ మైండ్‌లో మ్యాటర్ ఉంటే చాలదని, మీ హ్యాండ్‌లో పవర్ ఉండాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పదోతరగతి విద్యార్థులకు విజయిభవ ప్రేరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చక్కని సందేశాన్ని అందించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ మీకు అన్ని సబ్జెక్టులపై గట్టి పట్టు ఉంటే సరిపోదని. దానిని పేపర్ మీద బాగా రాస్తే మంచి మార్కులు వస్తాయన్నారు. చేతి రాత బాగుంటేనే..తలరాత బాగుంటుందన్నారు. మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్ర మంత వస్తున్న బాసర త్రిపుల్ ఐటి సీట్లు ఒక ఎత్తు ..మన సిద్దిపేట స్టూడెంట్స్‌కు వస్తున్న సీట్లు ఒక ఎత్తు అన్నారు. సిద్దిపేట అన్నిరంగాల్లో ఆదర్శంగా ఉందని, పది ఫలితాల్లో ఫస్టు రావాలన్నదే నా తపన అన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో సిద్దిపేటకు మొదటి స్థానం తెచ్చి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. చదువుతో పాటు రాయటం చాల ముఖ్యమన్నారు. ఏకగ్రతతో చదివితోనే లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. పదవతరగతి అనేది జీవితంలో ఒక మెట్టు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 2875 విద్యార్థులు పది పరీక్షలు రాయపోతున్నట్లు తెలిపారు. తాన స్వంత ఖర్చులతో ప్రత్యేక తరగతులు, స్నాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు టివిలు బంద్ చేసి మంచిగా చదివించాలన్నారు. ఇంట్లో ఉండడి చువుకోవటానికి డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చినట్లు తెలిపారు. పేద పిల్లలు మాత్రమే ప్రభుత్వపాఠశాలల్లో చదువుతారని కాని మెరికలాంటి విద్యార్థులన్నారు. ఆత్మ విశ్వాసంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుతారన్నారు. బాగా చదివి ఆల్ ఇం డియా సర్వీస్‌లో స్థానం సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాదని ఇష్టపడి చదవాలన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి టాప్ ర్యాంక్ సాధించిన 30 మంది విద్యార్థులకు ఐప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తారన్నా రు.

# వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** దేశంలోనే రెండో వనదుర్గా మాత ఆలయంగా జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మా.. దీవించమ్మా.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా శాస్త్రుల విశ్వనాథశాస్త్రి శతజయంతి మహోత్సవాలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** దివంగత శృంగేరి ఆస్థాన పండితులు శాస్త్రుల విశ్వనాథశాస్త్రి సంగీత, సాహిత్య, వేదం, పౌరోహిత్య అన్ని రంగాలలో వారి శిష్యులను ఉత్తములుగా తీర్చిదిద్దారని పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకరభారతి స్పష్టం చేశారు. తెలంగాణ వైతాళికులు జ్ఞాననిధి, అభినవ విద్యారణ్య బిరుదాంకితులు, శివ్వంపేట మట్టిబిడ్డ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి శతజయంతి మహోత్సవాలు ఆదివారం వేద పాఠశాల నాటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో ఘనంగా ముగిశాయి. పీఠాధిపతి మాట్లాడుతూ బ్రహ్మజ్ఞానాన్ని పొందిన జ్ఞాని విశ్వనాథశాస్త్రీ అని అన్నారు. విజ్ఞాన స్వరూపానికి అద్భుత శక్తి కేంద్రంగా శివ్వంపేట మారిందని, ఆ స్మృతికి ఇది ప్రత్యక్షంగా అమ్మవారు బగలాముఖి శక్తిగా మారిందన్నారు. ఈ కార్యక్రమం విశ్వనాథశాస్త్రీ కుమారులైన దేవదత్తశర్మ, శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, శాస్త్రుల వామనశర్మల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. అనంతరం భక్తులకు, వేద పండితులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం స్థలదాత పబ్బరమేశ్‌గుప్తా, మాజీ జడ్పిటిసి పబ్బమహేశ్‌గుప్తా, సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, నాయకులు లక్ష్మి నర్సయ్య, నారాయణరావు, కిషన్‌రావు, కొండల్ రావు, వేద పాఠశాల పూర్వ విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం జరుగుతుందని ఆదిశగా ఆర్‌ఎస్‌ఎస్ గత 100 సంవత్సరాలుగా నిత్య శాఖ మాధ్యమంగా కృషి చేస్తుందని ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ్ గంట తిరుమల్ జీ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయ మైదానంలో జగిత్యాల నగర మహా సాంఘిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 23 శాఖలకు చెం దిన 500 మంది స్వయం సేవకులు ఒకే చోటుకు చేరి నిత్య శాఖ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరమల్‌జీ హాజరై మాట్లాడుతూ ఈ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పం తో ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందన్నారు. శక్తివంతమైన భారత దేశం ద్వా రానే ప్రపంశ శాంతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జగిత్యాల నగర సంఘచాలక్ పురుషోత్తం, న గర కార్యవాహ్ రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, సుమన్ ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ భీమా సంతోష్ సుజాత దంపతుల కుమార్తె చందన వివాహం ఇటీవల జరగగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం మల్లన్న పేట గ్రామంలోని వారి నివాసంలో నూతన వధూవరులను కలిసిఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన నల్ల విక్రమ్ రెడ్డి, సోదరుని వివాహం ఇటీవల జరగగా వారి నివాసంలో నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించారు. తిరుమలాపూర్ (పిడి ) గ్రామ సర్పంచ్ కాస అంజలి గంగాధర్ దంపతుల కుమారుని వివా హం ఇటీవల జరగగా తిరుమలాపూర్ గ్రామంలోని నివాసంలో నూ తన వధూవరులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని మహిళా గ్రామైక్య సంఘ భవనం పునర్నిర్మాణం కొరకు మహిళా సంఘం సభ్యులు మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.